10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్‌రైతు

"Zamin Ryot" Nellore.

*(A National Kisan Weekly)*

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 23—5—41 | సంచిక 21

## రంధ్రాన్వేషి:

### ఆర్య వైశ్య మహాసభ

—హాలికుడు.

20 వ ఆర్యవైశ్యమహాసభ అత్యంత వైభవోపేతంగా నెల్లూరులో జరిగింది. మునుపు 101 పెండ్లిండ్లు జరిగిన చీదెళ్లవారితోటలోనే 101 గోత్రాలవారిసభ జరిగింది. సభకు సంబంధించిన ప్రయత్నంగూడ జయప్రదంగా సాగింది. దీనికి కార్యనిర్వాహకులు ప్రశంసనీయులు.

బ్రహ్మాండమైన పందిలిలో, జాతీయ దుస్తులతో, దేశభక్తిపూరితమైన చర్చలు సాగుతుంటే ఏ కాంగ్రెస్సో, ఏ రాష్ట్రసభో జరుగుతుండినట్లు అనిపించింది. గాని అది ఒక కులసభగా తోచలేదు.

వివిధప్రాంతాలనుండివచ్చిన సర్వతోముఖాభివృద్ధినొందిన కోమట్లనుచూస్తే సంతోషం కలిగింది. ఇట్లనే భారతజాతియొక్క ప్రతి అంతశ్శాఖకూడ వికాసంనొందితే అది దేశభాగ్యం అనాలగదా! ఇక కూడిన 20, 30 వేలమందిలో మనవూరు ముదుగుసరుకు పేరేసినట్లు కనబడింది. మగవారి ఆ పిడిగంట్లు, వానిచుట్టూ పూవులు, చేతికి మురుగులు, చెవులలో తెల్లరాళ్లకమ్మలు, మెడలో బంగారుగొలుసు దేదీప్యమానంగా వెలిగిపోతుండినవి పెండాలులో. దీనికితోడుగా వారి మణుల 'ఫీక్‌కలర్' సట్టుచీరలు, లావైన నగలు, దిద్దిన పసుపు విలాసాల కురిపిస్తుండినవి. కాలానుగుణ్యమైన మార్పుపొందని మనవూరివారికి యీ అన్ని విషయాలలోను జ్ఞానదీపికగా వుంటుంది.

ముఖ్యంగా స్త్రీలు జబురుగా ప్రవర్తిస్తుంటే ఆశ్చర్యమేసింది. మేలుకొన్న జాతి ధన్యము. ఈ చైతన్యశోభ గల్లాపెట్టెనుమాత్రమే పూజించే యీజాతికి కలిగినందున సమష్టి జాతియార్థికాభివృద్ధి - ముఖ్యముగ ఆంధ్రులపతిత వాణిజ్యము పెంపొందగలదు.

భోజనవసతులు చాలా విరివిగా జరిగినవి అతిథులు అన్నారు. కాని అన్నానికి మొగం వాచినట్లు మనవూరివారు భోజనానికిచ్చబెట్టుకోని పొరుగూరివారికే చులకనైనారు. సభఅయిన తరువాత 5000 మంది మనవూరివారు పులిహోర, పులిహాంగలాలు - భక్షభోజ్యాలతో విందు ఆరగించినారట.

### మౌసలపర్వం

ఈ సభాగ్రంథానికి మౌసలపర్వంగూడ జరిగింది. ప్రాణభయం ఏమీజరుగలేదుగాని, కూనల సుబ్బరాయుడు (గుప్త - శెట్టి - శ్రేష్టి- వీటిలో ఆ బిరుదిష్టంవచ్చింది తగిలించుకోమనండి) కొత్తగా వీసుకొని ఒక వాలంటీరును కొట్టబోయినారట! అవును! తీరంబ తెంబేకుండా అరవచాకిరి చేశారు గదా! ఇంతకంటె మించిన పారితోషికం ఇంకేమున్నది?

### పిష్టపేషణ పర్వం

జరిగిన 5 సభలకు 15 ఉపన్యాసాలు అచ్చు అయినవి. (స్వాగత - అధ్యక్ష - ప్రారంభకులు) వీటిఅన్నిలో కొత్త లేదు. భట్టి మనవాడు, మాఘుడు మనవాడు, పూర్వపు ఔన్నత్యం- ఇట్లాంటి బూజుపట్టినవే మ్రోగిపోయినవి. బహుశా గత 20 ఏండ్లనుండి ఇదేపాటపాడెను! కోమటి వేమనను రిసర్చిచేసి మావాడు అనలేదు, అదికొంతనయం.

మైనాదు గోపాలకృష్ణయ్య - బొడ్డు బాపిరాజు ఒకపాటిగా వ్రాసినారు తమభాషణాలు.

మైనూరువారు, భట్టి క్రీ. పూ. 1 వ శతాబ్ది వాడన్నారు కాని వీరు క్రీ. శ. 6 వ శతాబ్దిలో వుండిన విక్రమాదిత్యుని మంత్రి. బాపిరాజుగారికి నవ్య కవిత్వం ప్రారంభించిన రాయప్రోలు - అబ్బూరు - దువ్వూరు వారు గమనానికి రాకపోవడం దృష్టిమాంద్యం అనాల. లేక స్వజనోత్కర్ష అనాల.

### వ్రాతపొరలు

ఇంతసభలో, ఎందరో చదువుకున్నవాళ్లు వుండికూడ, స్వాగతవాక్యాలు తప్పులు తడకలుగా వ్రాసి నెల్లూరు గొడ్డుపోయిందనిపించారు. మొదటనే నెల్లూరివారికి తెలుగువచ్చునా? అనే వారి నోరు మరింత తెచ్చగొట్టినారు. ఈ పాపపరిహారం కొరకు కన్యకాపరమేశ్వరికి సహస్రనామార్చన చేయించాల సభవారు. అర్చీలమీద భాష చూడండి:-

ఆర్యవైశ్యమహాసభ (మ - లేదు)
గెల్లి సత్యనారాయణగుప్త (ణ కాదు)
బైసాని నరసింహేశ్వరగుప్త (సి - తెలియదు - వాళ్ళ - గన్న - బ్రహ్మయ్య - క్రిష్ణయ్య - కోటకి చెందిన సుభాషిత మున్నది.)

వాలెంటర్లు (వాలెంటీర్లు అంటారు యితరులు)

కన్యకావర ప్రసాదాన—

బొడ్డు బాపిరాజు, బచ్చు పాపయ్య, గెల్లి సత్యనారాయణ లో అక్షరపితాళ్లు ఆరుమారుకాలేదు. ధన్యము!

### టీ లేని టీపార్టీ

రావుసాహెబు మండూరు సుబ్బయ్యగారు కొందరికి గోష్టిగిందు చేశారు. చివరకు టీపార్టీ అని పిలిచి కాఫీ ఇచ్చినారు. ఆయనకు సాహెబ్ అనివుండి శెట్టిగారు అయినట్లు. తరువాత ప్రొసీడింగ్సు - ఆయన బయన "బావ"గారివిగానే జరిగినవి.

### బిరుద ప్రదానాలు

బ్రిటీషు సామ్రాజ్యంలో దప్ప బిరుదాలు లేవు ఈ జాడ్యం తెలుగువారికి జాస్తి. అది ఇంకా వైశ్యసభలో ముదిరింది. ప్రతివారికి ఏదో ఒక బిరుదు ఇచ్చినారు, సత్తావుంటే వారంవారికి బొడ్డు బాపిరాజుకు దప్ప. మండూరు, బచ్చు వారు స్వకీయస్పర్ధలతో 'నాసవి ఎడిటరును సత్కరించలేదని సభలో గుసగుసలు, అకాలుడే 'బావ' బాపయ్య మెడలో అలంకరించిందట! సరే వీరెవరో పాయిలీలలు వ్రాసినారు, మండూరు సుబ్బయ్యగారు రెడ్ క్రాస్‌లీకైనా వ్రాయలేకపోయారు కవిమండలి సభోపసంఘ సభ్యులు ఎట్లా అయినారు? టీపార్టీమహిమేనా?

బిరుదాలు లభించకుండా విడిపోయిన వారికి క్రింది బిరుదాలు ఇస్తే బాగుంటుందేమో.

పందిలికి - చీదెళ్ల ఆరామమకుటాయమాన
వంటవారికి - ఆర్యవైశ్య నలభీమపాక పారంగతులు
పాత్రసామానుకు - వైశ్యఅభివృద్ధివర్ధన
పెళ్ళవమోటారులకు - ఆర్యవైశ్య వీరవాహక
లౌడ్‌స్పీకర్లకు - వైశ్యకంఠసమాన కలభాషిణి
ఆర్చీలకు - వైశ్యకీర్తి జ్యోతి

అని ఇటానిస్తే ప్రొసీడింగ్సులో లోపం లేకుండా బాగా రక్తికట్టేది.

### దోమవారు

ఎప్పుడూ మజ్జిగ కాచేవారింటిపేరు క్షీరసాగరంవారు అన్నట్లు అతికాయుడు వెంకటస్వామిగుప్తగారి ఇంటిపేరు దోమ. ఇదెంత దోమెూ! అవధానంఅని అనుకొనవలెను. వీరింకా పాతిపదుగులో బూజుబట్టివున్నారు, మధురకవి నాళం కృష్ణరావు, నవ్యకవి బాపిరాజు, కవికిశోర (పెద్దవారైనారు కాబట్టి 'కవియువ్వా' అంటే బాగుంటుందేమో) జమ్మాజీవారు యీ బూజు విదుల్చగొట్టితే యీ వాటికైనా మేలు.

వీటికేమికానీ, సభ ఉత్సాహవంతంగాజరిగింది.

*

## మూలవ్యాధులు,

## భగందరాలకు స్పెషలిస్టు

అన్నివిధాలైన మూలవ్యాధులు (మొలలు), అన్నిరకాలైన భగందరాలు (లూటీలు), ఆపరేషను లేకనే శాశ్వతంగా కుదర్చబడును.

ఈవ్యాధులకుమేము మూడుతరాలుగా వైద్యం చేస్తున్నాము. మాతాతల పూర్వానుభవం, మాతండ్రిగారి 60 సం॥ల అనుభవం, నా 20 సం॥ల అనుభవంతో యీ వైద్యంలో ఆరితేరినాము.

సర్టిఫికేటు:

"నేను యీడాక్టరువల్ల మూలవ్యాధి చికిత్స చేయించుకొన్నాను. పూర్తిగా నెమ్మది అయినది. అపరేషనుకంటె యిదే సుళువుగా వుంది"

—రామానాయుడు,
ఎడిటరు, జమీన్‌రైతు.

నా అడ్రసు: —ధనంజయనాయుడు,
పెద్దపోస్టాఫీసు ప్రక్క, 118 [illegible]వీధి, నెల్లూరు.

# వింతలు ★ వినోదాలు ★

### మాట్లాడే పూలచెట్లు

మనలో సాధారణంగా ఎవరైనా ఎక్కువ మాట్లాడేవాడుంటే వాడిని "వాటర్ బాక్స్" (వసపిట్టలు) అంటాము. అలాగే దక్షిణ అమెరికాలో పెటగోనియా ప్రాంతంలో "వాటర్ బాక్స్" చెట్లు అనబడే ఒకరకమైన పూలచెట్లున్నాయట. సూర్యాస్తమయంనుండి సూర్యోదయం వరకూ ఆచెట్లపూలు ఒకటే రొణగొణ ధ్వని చేస్తుంటాయట. ఆ శబ్దము ఎలావుంటుందంటే జనసమూహం చేరి కేకలువేస్తూ మాట్లాడినట్లుగా వుంటుందట. దీన్నిబట్టి చూస్తే కాలక్రమంగా వృక్షజాతికికూడ మానవత్వం ప్రాప్తిస్తుందేమో!

★

### అంధుడు నిర్మించిన భవనం

"ఇలినాయిస్" అనే పట్టణంలో 'ఫ్రాన్సిస్ బర్గెట్' అనే గుడ్డివాడు తన 63 వ ఏట ఎవ్వరి సహాయంలేకుండా తానొక్కడే 3 అంతస్తుల మేడను నిర్మించాడు. పునాదులవద్దనుండి మేడ నిర్మాణం పూర్తి అయ్యేవరకూ అన్ని పనులు అతడే చేసుకున్నాడు. గృహప్రవేశ మహోత్సవానికి వచ్చిన అతిథులందరూ ఆ ఇంటిని చూచి నిర్విరపోయారట. పెద్ద పెద్దకిటికీలు, తలుపులు, ద్వారబంధాలు, పాకశాల, స్నానశాల, ఎలెక్ట్రిసిటీ... ఇవన్నీ వున్నాయట ఆయింటికి.

ప్రపంచవింతల్లో దీనికి ఒక స్థానముండంలో వింతలేదు

★

### వెండి బైసికిల్

గతమహాసంగ్రామంలో ఒక బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు, యుద్ధకార్యనిర్వహణంలో ఎక్కువగా తోడ్పడినందుకు ప్రతిఫలంగా యుద్ధానంతరం ప్రభుత్వం అతనికొక వెండిసైకిల్ను బహుమతి ఇచ్చింది. బ్రిటన్ లోకంతా అదొక్కటే వెండి సైకిల్ అట.

★

### చర్చిల్‌కు మంచినీళ్లు దొరకలేదు

ఇప్పటిసంగతి కాదండోయ్. పాతకాలంసంగతి. 1897 సం॥లో నేటిబ్రిటిష్‌ప్రధానమంత్రి చర్చిల్ యుద్ధరంగానికి ఒక పత్రికావిలేఖరిగా వెళ్లాడట. ఒకరోజునసాయం బలేదాహం అయిందట. బ్రిటిష్‌సైనికుల క్యాంపులన్నీ గాలించాడు గ్రుక్కెడు మంచినీళ్లకొరకు. కాని లాభం లేకపోయింది. రిచర్డ్ షైరర్ అనేఒక సైనికుని అడిగినా నీళ్లులేవు గీళ్లులేవు అని దబాయించివాడట. తర్వాతఎంతఅవస్థ పడి దప్పితీర్చుకున్నాడో పాపం!!

★

### 'హిట్లరు తలనొప్పి' విమానం

అమెరికాలో ఇటీవల ఒక క్రొత్తరకం విమానాన్ని తయారుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి మారుపేరు హిట్లరుతలనొప్పి విమానం. 125 మంది సైనికులు దానిలో ప్రయాణించవచ్చునట. 7500 మైళ్ల ప్రయాణానికి సరిపొయ్యే బొమ్బర్లు (బొంబుస్టోర్) చెయ్యగల వసతులున్నాయట దానిలో. గంటకు 200 నుండి 250 మైళ్ల వరకూ ప్రయాణంచేస్తుందట. యీ విమానాన్ని తయారుచేయడానికి 4 సం॥ల నుండి 400 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారట. నిజంగా 'హిట్లరుకు' ఇలాంటి విమానాలుంటే తలనొప్పిపుట్టదూ?



వాహినీవారి "దేవత" నిర్మాణం.

## స్టుడియో వార్తలు

### దేవత

పిక్చరు రెడీఅయినా దేవతగాబట్టి తల్లిప్రేమతో పోటీపడడం ఇష్టంలేక జూన్ మధ్యకు రిలీజు తేది మార్చుకున్నదట.

★

### తల్లిప్రేమ

రిలీజు 23 తేదీనుండి 30 వ తేదికి మారిందట. 11 కేంద్రాల్లో విడుదలకుప్రయత్నంచేస్తున్నారు.

★

### కన్యకా పరమేశ్వరి

మద్రాసు సాహా పిక్చర్సువారు శ్రీ కన్యకా పరమేశ్వరి అనే పౌరాణికచిత్రాన్ని తీయడానికి వలయు సన్నాహమంతా చేస్తున్నారు.

★

### నారదసంసారం

ఈ సభ్యాసి సంసారానికి భాండారమంతా కలకత్తా చేరుతున్నది.

★

### భక్తిమాల

భాస్కర పిక్చర్సువారి భక్తిమాల షూటింగు వేల్ పిక్చర్సు స్టుడియోలో జరుగుచున్నది. లింగమూర్తి, భానుమతి, అద్దంకి మొదలైనవారలు ఇందులో నటిస్తున్నారు.

"మతము అనేది అసలులేదు. తోడిసోదర మానవులను ప్రేమించడమే మన విధి. అన్ని కులాలవారికి నిజమైన మతత్వం తెలుసుకొని సాధించే హక్కువుంది. అంతేగాని ఆచారాను గతంఅంటూ అన్యకులస్థుల మతాధిక్యతను మంట గల్పరాదు."—ఇది హరిజనుడైన నందుని బోధలు. ఈ భాగాన్నే డైరెక్టరు హరిభాయ్‌గారు యీ వారంలో షూట్ చేశారు. వారు ప్రతించిన్నగ్రు యంలోనూ మిక్కిలి శ్రద్ధవహించి ఉత్తమచిత్రం తయారుచేయవలెనని చేయుచున్న కృషి ఫలించుగాక!

## వెంకటగిరి వార్తలు

మొంగలనముండే ఆఫీసర్లు ఇక్కడ దొరక్క కాబోలు హుజూరు ఆఫీసరును చిత్తూరునుంచి దింపారు. ఆయనకు కొత్తగా వచ్చ జిల్లావాసన గిట్టడంలేదు. గుమాస్తాలు, జమాస్తుకూడా చిత్తూరుజిల్లా మాడల్ లో తయారైనవారినే దిగుమతి చేస్తున్నారు.

★

తే 12 దీ రాణీపేటలో ప్రసూతిఆస్పత్రివద్ద సేవకూలీలకు వయోజన విద్యాప్రచారం ప్రారంభించి నడుపుచున్నారు. సుబ్రహ్మణ్యం నాయుడు, రంగనాథం, మోహనదాసుగార్లు, తదితర్లు యిందుకు కృషికులు.

★

తూర్పు మాదిగపాలెంలో మొన్న ఒక కూలీ సంఘం స్థాపించబడింది. అనర్థకు కోటాక రుక్మిణమ్మగారు అధ్యక్షులుగా నుండిరి. సుబ్బాచారి, వెంకట సుబ్బయ్య, లక్ష్మయ్య, రామనాథం మాట్లాడిరి. ——— —ఒకవిలేకరి

## రాపూరు తాలూకా న్యూస్

### పోతేగుంటబోర్డు

ప్రజలకు కావాంసిన కార్యాలు చేయించకపోయినా అనవసర కట్టడాలు, సరియైన ఎస్టిమేట్లులేక చేయిస్తున్నారనే మొదలైన అపవాదాలెన్నో. ప్రెసిడెంటుగారూ! యువకుడివి త్యాగంచేసి సేవచేయాల్సిన నీ కెందుకయ్యా యీ యపవాదాలు? కొర్వ మూకనాడు.

★

### సైదాపురం రి. యిన్.

సార్! మిమ్ములగూర్చి మంచిమాట వినడం లేదు.

★

### ప్పర్లరు ప్రయత్నిమూ?

జిల్లాబోర్డు మెంబరు తెక్కెక్కసాటి వెంకటసుబ్బానాయుడుగారిని పట్టుకుకోవటే ప్రయత్నంగవసాల 20 తేది రాత్రి జరిగేదని, మేల్కొనిరతప్పించుకొన్నారని, తెలుస్తుంది. పోలీసువారు ముందు జాగ్రత్త తీసుకోవటం అవసరం.

—బి. వి.

మైసూరు సంస్థాన నూతన దివాన్ పదవికి శ్రీయన్. మాధవరావుగార్ని నియమిస్తారట.


# కేసరిగారి సుప్రసిద్ధ ఔషధములు

## - గర్భ రక్షక -

గర్భస్రావము, అకాలప్రసవము, రక్తహీనము, శరీరమందు నీరుచేరుట, మలబద్ధకము మొదలగు జబ్బులకు దివ్యౌషధము. సుందరులగు బిడ్డలు సుఖ ప్రసవము కోరు స్త్రీలు దీనిని సేవించుట అవసరము.

3 బా. రు 2.

## - ప్రమేహాంతకం -

స్త్రీలకు సర్వసాధారణముగు తెలుపును నివర్తించుటలో దీనికిదియే సాటి.

50 మాత్రలు రు 2.

## - శ్రీఫలాదిపానకం -

గ్రహిణి, అతిసారము, కడుపునొప్పితో కూడిన జిగటవిరేచనములు వీటిని నమ్మకముగ కుదుర్చును. 3 బా. రు 1.

## - వసంతమాలతీ - తైలం

కండ్లు చల్లగనుండుటకు, మంచి నిదుర పట్టుటకు, యీ తైలమును వాడుట మంచిది. బుద్ధిని హెచ్చించి చదువునందు ఆసక్తి కల్గించును. 6 బా. రు 1.

కేసరి కుటీరం

రాయపేట - మద్రాసు

తెలుగుజిల్లాలకు ఏజంట్లు:

సీతారాం జనరల్ స్టోర్సు - మెయిన్‌రోడ్డు బెజవాడ

సికింద్రాబాదు బ్రాంచి - 4083 స్టేషన్‌రోడ్డు

## ద్రోణాచల రైతుసభ

ఏప్రిల్ తే 17 దీ శ్రీ తురుకపల్లె దళంవారికి ఆఖండప్యాగతం జరిగింది. అధ్యక్షులు మహానంద రెడ్డిగారు, ప్రారంభోత్సవం కొండూరు నారాయణగారు, పతాకోత్సవం అట్లూరు అప్పారావు గారిచే జరుపబడెను. అప్పారావుగారు పతాకాన్ని ఎగురవేయుచు రైతుకూలీల హైన్యస్థితిని గూర్చిన్నీ, ధనికవర్గానికీ, జమీందారు వర్గానికీ రైతులు ఎలా నిక్కృష్టదానులై గ్రుగ్గాదిన్నీ రష్యా రైతుకూలీ, రాజ్యపరిస్థితుల గూర్చిన్నీ ఎఱ్ఱజెండా యొక్క ప్రాశస్త్యాన్ని గూర్చిన్నీ ఉపన్యసించిరి. కొండూరు నారాయణగారు మాట్లాడుతూ, పల్లెలు వెనుకబడిపోయినవనిన్నీ, జాతీయ ప్రభుత్వారేర్పడ్డా వ్యక్తుల స్వార్థపరత్వంలో సమదృష్టి మృగ్యమై పోతున్నదనిన్నీ రైతుకూలీ రాజ్య స్థాపన రావలెననిన్నీ ఉపన్యసించిరి. అధ్యక్షులు యుద్ధంలో నల్లజాతులమీద ఎవరికి పెత్తనం వుండాలె అనేసమస్యే ప్రాధాన్యంవహిస్తున్నదేకాని పేద రైతుకూలీల మోక్షం కనుపడడం లేదనిన్నీ, ఓడినా గెల్చినా నల్లజాతులకు దాస్యం తప్పదనిన్నీ. నాయకులు కొద్దిపాటి సంస్కరణలతో తృప్తిపడతారు కాబట్టి ప్రజలే పెత్తనంవహించి రైతుకూలీ రాజ్యస్థాపన చేయవలయు ననిన్నీ తుంగభద్రా ప్రాజక్టు కలియుగాంతంవరకూ వచ్చేట్లు కనపడడం లేదనిన్నీ, రైతులు కార్యసాధనకు పూనుకొని తుంగభద్ర, కుముద్వతీ, సంగమేశ్వరం ప్రాజక్టులువచ్చేట్లు తగిన కృషిచేయవలసినదని హెచ్చరించిరి.

తిమ్మారెడ్డిగారు అస్వస్థులయ్యా యాత్రాదళ ఉద్దేశ్యములను గూర్చియు, కనీసకోర్కెల గూర్చియు ఉపన్యసించిరి.

తీర్మానములు:- వెల్లుర్తిచెర్వు రిపేరుకావాలి. ఫారెస్టు పంచాయితీల రద్దుచేసి గ్రామాలకే వదిలాలి, పన్నులు 8 వాయిదాల్లో వసూలుచేయాలి, రాజకీయ ఖైదీలందరికీ ఒకే 'ఏ' తరగతి ఇవ్వాలి అని తీర్మానించిరి. —కె. వి. కృష్ణమూర్తి.

## మందసా రైతుసంఘము

మే తే 11 ది హైసంఘమువారు సమావేశమై రంగాగారి నిర్బంధమునకు అసమ్మతిని చూపిరి. మందసా ఎస్టేటువారు 25 సం॥లుగా ఆందోళన చేసినా జలాశయాలు రిపేరుచేయలేదు. కాన అధికార్లు రిపేరుచేయించునట్లు చేయవలెను. 1350 ఫసలీకి చెల్లించిన శిస్తులను గత ఫసలీలలో పంటలు పోయిన సంవత్సరాలకు చెల్లువేసికొన్నందుకు అసమ్మతి చూపుచూ 51 వ ఫసలీవరకు ఎట్టి అల్లరులు చేయక నిదానించవలసినదని కోరుచున్నారు. త్రాగుటకు నీటివసతులు కల్పించవలెను. ప్రకాశం కమిటీరిపోర్టు అయినా వెంటనే చట్టరూపేణా అమల్లో పెట్టవలెను. మెట్టు, ఉద్దానము గ్రామములలో పైరుపంటలను జప్తీలుచేయడమే గాక చెవుల్లోవున్న పూసబొట్టులనుగూడా లాక్కున్నారని తెలుస్తున్నదిగాన దీన్ని నిరశిస్తున్నాము. కొత్త గ్రామరైతువద్ద రు 20 లు వసూలుచేసి, 17-3-9 లకే రశీదిచ్చారని తెలుస్తున్నదిగాన దీన్ని అధికార్లు విచారించవలెను అని తీర్మానములు గావించిరి.

—నూ. చంద్రయ్యనాయుడు.

## అల్లూరు అసత్యప్రకటన.

న్యాలుకైములో పత్రిక చదివినందుకు ప్రెసిడెంటుగారు నాకు రు 5 లు జుల్మానావిధించినట్లు కేసరిలో ప్రకటించినవార్త పరిశుద్ధమైన అబద్ధము. టి. నారాయణరావు,

(టీచరు)

# యాలం ప్రకటన

### కావలి ఋణముల రాజీబోర్డులో

**D. C. B. No. 19/1940**

| | | |
|---|---|---|
| నాగారెడ్డి వెంకటరమణారెడ్డి .... .... | } పిటీషనర్లు. |
| ఆ రామిరెడ్డి .... .... | |
| కందాడై సంపత్‌కుమారఅయ్యంగారు వగైరాలు .... | క్రిడిటర్లు. |

పై నెంబరులో దాఖలుచేస్ని కాంపోజిషన్ స్కీముప్రకారం పంచాయతీలుగా యేర్పడినవార్లలో యీ క్రింద చేవ్రాలుచేసినవారు, పిటీషనర్ల తాలూకు యీక్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను యాలం వేయుటకు ప్రచురపరచిన వివరం:—

(1) సదరు కాంపోజిషన్ స్కీముప్రకారం వుత్తమ, మధ్యమ కనీసములమేరకు మాగాణి, మెట్ట భూములలో 1/3 భాగం విడదీసి పిటీషనర్లకు యిచ్చుటకు మాకున్నూ, పిటీషనర్లకున్నూ పంపకంచేసుకోవడములో సరిపడక భేదాభిప్రాయం కలిగినందున్ను, పిటీషనర్లవల్ల నక్షేటుమెంటు తీసుకొని ఆస్తి పంచియివ్వకుండా పిటీషనర్ల తాలూకు స్కీములోయిచ్చిన ఆస్తి యావత్తు పూర్తిగా యాలం వేయించవలసినట్లున్నూ, యాలంలోవచ్చిన పైకంలో పిటీషనర్లకు స్కీములో వుదహరించిన ఆస్తి దామాషాకు అనగా షుమారు 1/3 భాగం పిటీషనర్లకు యాలంపైకంలో నుంచి రొఖముమూలకముగా యిచ్చునట్లు పిటీషనర్లున్నూ, మేమున్నూ తీర్మానంచేసుకున్నాము.

(2) పై షరత్తులకు లోబడి పిటీషనర్లతాలూకు కాంపోజిషన్ స్కీమువెంట యిచ్చిన యీక్రింద వుదహరించిన షెడ్యూలుదాఖలా ఆస్తి యావత్తు 1941 సంవత్సరం జూన్ నెల తే 20 దినాడు పగలు 11 గంటలు మొదలు, సాయంత్రం 5 గంటలలోపల నెల్లూరు ట్రంకురోడ్డులో తిప్పరాజువారిసత్రం ఆవరణంలో యాలంవేయుటకు నిశ్చయించినాము. కొనదలచినవారు యావత్తుమంది ఆరోజుకు హాజరుకావలస్నిది.

(3) సదరు యాలంలో పాటపెట్టదలచినవారు ప్రతివొకరు రు 100—0—0 లు అక్షరముల నూరురూపాయలు అడ్వాన్సుకట్టి పాటపెట్టవలెను. ఆఖరుపాటమీద యాలం తెగిన తర్వాత పాటమొత్తంలో 1/4 వంతు పైకం తక్షణం కట్టవలెను. కొర్వయాలంపైకం ఆవల యాలంపాటతెగిన 15 రోజులలోపల మాలో దామవరపు కోదండరామిరెడ్డిగారివద్ద జమకట్టి క్రమమైన రశీదు పొందవలెను. యీ ప్రకారం 1/4 వంతు పైకంగాని, వాయిదాలోపల కట్టవలస్ని కొర్వపైకముగాని చెల్లించక తప్పిపోయినయడల తిరుగా యాలంవేయించుటలో వచ్చే నష్టమును పాటదారుడు జబాబుదారుడై వుండగలడు.

(4) షెడ్యూలు దాఖలాఆస్తిలో పిటీషనర్లకుగల హక్కులను అనగా రైటు టైటిల్ అండ్ యింటరెస్టును యాలంవేయించుచున్నాము. గన్క వుత్తరోత్తరా మెవరి వల్లనైనా యే విధమైన తగాదాలు వచ్చినయడల అందుకు అయ్యేనష్టికి యాలంవేయించే యీక్రింద చేవ్రాలుచేస్ని పంచాయతీదార్లు యేలాటి జబాబుదార్లుకారు. కాబట్టి పాటలు పెట్టతలుచుకొన్నవారు ముందుగా విచారించుకొని పాటలు పెట్టుకోవలెను. యాలం ఖాయపడిన తర్వాత విక్రియస్టాంపులు, రిజిష్టరుఫీజు, వగైరాలుఖర్చులు పాటదారులే భరించుకోవలస్నిది.

(5) యాలంపాట మొత్తం పూర్తిగా పై వుదహరించిన 15 పదిహేనురోజుల లోపల చెల్లించినయడల ఆతక్షణమే పై షరత్తులకు లోబడి విక్రియదస్తావేజు తక్షణం వ్రాసియిస్తూవున్నాము. పూర్తిమొత్తం రానిదే విక్రియదస్తావేజు వ్రాసియిచ్చుటకు వీలువుండదు.

(6) పై వుదహరించిన ప్రకారం యాలంఅయినతోడనే పిటీషనర్లకు పోవలస్ని షుమారు 1/3 భాగం పైకం పిటీషనర్లకు యిచ్చి నిల్వపైకం నెల్లూరుడిస్ట్రిక్టు కోఆపరేటివ్ బ్యాంకిలో మాలో దామవరపు కోదండ రామిరెడ్డిగారిపేరుతో జమకట్టి వుంచబడును. సదరు యాలంవిషయమైగాని, ఆస్తి విషయమైగాని తప్సీలుగా సంజాయిషీ కావలస్నివారు ముందుగా మాలో దామవరపు కోదండరామిరెడ్డిగారివద్దకువచ్చి కనుగొనవచ్చును.

(7) బాకీదార్లు స్కీముషరత్తుప్రకారం మద్రాసు అగ్రికల్చరల్ రిలీఫుఆక్టు మేరకు అసలుమొత్తములకు దామాషా తీసుకోవలసివున్నదిగన్క సదరు ఆక్టుప్రకారం తమబాకీ అసల్లు యెంతఅయినది తే 20—6—1941 ది లోపల రుజువుచేసుకోవలస్నిది.

(8) షెడ్యూలు దాఖలాఆస్తిని వొకే లాటుగాగాని వేరువేరు లాట్లుగాగాని నోటీసు లేకనే సందర్భానుసారముగా విక్రయించుటకు యీక్రిందిచేవ్రాలు చేస్నివారు అధికారం వుంచుకొనివున్నారు. యాలం ముగింపుచేయుటకున్నూ తక్షణం స్థిరపరుచుటకున్నూకూడా యీక్రిందిచేవ్రాలుచేసినవారి యిష్టము ననుసరించియున్నది,

(9) విక్రయపత్రం వ్రాసియిచ్చినతోడనే యాలం ఆస్తికి సంబంధించిన యావత్తుపన్నులు సెస్సులు వగైరాలు కొనుగోలుదారుడే చెల్లించుకుంటూవుండవలస్నిది.

షరా:-

పంచాయతీదార్లలో రేబాల పట్టాభిరామిరెడ్డిగారు మాతోకలిసి రానందున మెజారిటీగావుండే మేము యీ యాలంప్రకటన చేయడమైనదీ.

మకాం - నెల్లూరు,
తే 15—5—41 ది

దామవరపు కోదండరామిరెడ్డి,
M. Seshureddi
పంచాయతీదార్లు.

(దీని షెడ్యూలు పక్కపేజీలో)

## షెడ్యూలు.

| వరుస నంబరు. | గ్రామం. | పట్టా నంబరు. | సర్వే నెంబరు భిన్నం. | | బాపతు. | చేని పేరు. | పూర్తి విస్తీర్ణం. | | పిటీషనర్లకు హక్కుగల విస్తీర్ణం. | | శిస్తు. | | | షరా. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కోవూరు | 3 | 6 | ... | మాగాణి | పుట్లమాల | 4 | 15 | 4 | 15 | 25 | 15 | 0 | |
| | తాలూకా | | 7 | ... | ,, | ,, | 5 | 58 | 5 | 58 | 36 | 12 | 0 | |
| | రామన | 61 | 18 | 2 | ,, | ,, | 5 | 96 | 4 | 08 | 27 | 13 | 0 | |
| | పాళెం | | 8 | ... | ,, | ,, | 8 | 56 | 1 | 75 | 15 | 10 | 0 | |
| | | | | | | | | | 15 | 56 | 106 | 2 | 0 | |
| 2 | డిటో | 3 | 2 | ... | మెట్ట | ,, | 11 | 63 | 11 | 63 | 9 | 7 | 0 | |
| | | | 4 | ... | ,, | ,, | 1 | 53 | 1 | 53 | 1 | 4 | 0 | |
| | | 61 | 18 | 1 | ,, | ,, | 13 | 19 | 1 | 59 | 1 | 5 | 0 | |
| | | | | | | | | | 14 | 75 | 12 | 0 | 0 | |
| 3 | డిటో | 3 | 122 | ... | మాగాణి | తోటచేను | 3 | 06 | 3 | 06 | 29 | 1 | 0 | |
| | | | 123 | ... | ,, | ,, | 2 | 36 | 2 | 36 | 22 | 8 | 0 | |
| | | | 126 | బి. | ,, | ,, | 0 | 14 | 0 | 14 | 1 | 5 | 0 | |
| | | 30 | 168 | ... | ,, | ,, | 1 | 93 | 1 | 71 | 10 | 11 | 0 | |
| | | | | | | | | | 7 | 27 | 63 | 9 | 0 | |
| 4 | డిటో | 3 | 13 | బి. | మాగాణి | చెరికలు పాపడకయ్యలు | 1 | 05 | 1 | 05 | 6 | 3 | 0 | |
| | | | 14 | ఎ. | ,, | ,, | 4 | 02 | 4 | 50 | 28 | 2 | 0 | |
| | | | 15 | ఎ. | ,, | ,, | 2 | 54 | | | | | | |
| | | | 23 | ఎ. | ,, | ,, | 0 | 73 | 0 | 73 | 4 | 9 | 0 | |
| | | | 24 | ... | ,, | ,, | 1 | 50 | 1 | 50 | 9 | 6 | 0 | |
| | | | 25 | ఎ. | ,, | ,, | 1 | 92 | 1 | 92 | 12 | 0 | 0 | |
| | | | 26 | ఎ. | ,, | ,, | 3 | 00 | 3 | 00 | 23 | 1 | 0 | |
| | | | 27 | ఎ. | ,, | ,, | 6 | 73 | 6 | 73 | 51 | 12 | 0 | |
| | | | | బి. | ,, | ,, | 0 | 35 | 0 | 35 | 2 | 11 | 0 | |
| | | | | | | | | | 19 | 78 | 138 | 0 | 0 | |
| 5 | డిటో | 3 | 196 | ... | మాగాణి | వడపల | 0 | 95 | 0 | 95 | 7 | 5 | 0 | |
| | | ఇనాం 845 | 195 | ... | ,, | ,, | 2 | 42 | 2 | 42 | 1 | 4 | 0 | |
| | | | | | | | | | 3 | 37 | 8 | 9 | 0 | |
| 6 | డిటో | 3 | 188 | ... | ,, | కలిపెల | 4 | 15 | 4 | 15 | 25 | 15 | 0 | |
| | | | 189 | ... | ,, | ,, | 4 | 28 | 4 | 28 | 32 | 14 | 0 | |
| | | | 190 | ... | ,, | ,, | 4 | 42 | 4 | 42 | 34 | 0 | 0 | |
| | | | 191 | ... | ,, | ,, | 6 | 00 | 6 | 00 | 46 | 2 | 0 | |
| | | | 192 | ... | ,, | ,, | 4 | 74 | 4 | 74 | 36 | 7 | 0 | |
| | | | 184 | ... | ,, | ,, | 2 | 40 | 2 | 40 | 18 | 8 | 0 | |
| | | | | | | | | | 25 | 99 | 193 | 14 | 0 | |
| 7 | డిటో | 3 | 49 | ... | మెట్ట | మక్తాచేను శిర్వ జాస్తి మాగాణి | 3 | 72 | 3 | 72 | 5 | 2 | 0 | |
| 8 | డిటో | 3 | 125 | ఎ. | ,, | మిర్చితోట | 0 | 26 | 0 | 28 | 0 | 10 | 0 | |
| | | | | సి. | ,, | ,, | 0 | 28 | 0 | 28 | 0 | 11 | 0 | |
| | | | | | | | | | 0 | 54 | 1 | 5 | 0 | |
| 9 | డిటో | 3 | 84 | బి. | మెట్ట | మాలవాడకయ్య శిర్వజాస్తి మాగాణి | 0 | 24 | 0 | 24 | 0 | 5 | 0 | |
| | | | 85 | ఇ. | ,, | ,, | 0 | 33 | 0 | 33 | 0 | 7 | 0 | |
| | | | | ఎఫ్ | మాగాణి | ,, | 0 | 48 | 0 | 48 | 3 | 0 | 0 | |
| | | | | | | | | | 1 | 05 | 3 | 12 | 0 | |
| 10 | డిటో | 3 | 84 | డి. | మెట్ట | వసంతతోట | 1 | 60 | 1 | 60 | 2 | 3 | 0 | |

మకాం - నెల్లూరు.
15—5—1941

దామవరపు కోదండరామిరెడ్డి,
M. Seshu Reddi,
పంచాయతీదార్లు.


**Wanted Type Machine**

పోర్టబుల్ సెకండుహ్యాండు టైపు మెషీను కావాలి. అమ్మదలచుకున్న వారు వివరములకు క్రిందివారిని కనుక్కొనేది.

మేనేజరు - జమీన్ రైతు, నెల్లూరు.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, వణుకు, తిమ్మిర్లు మొదలగు రోగములచే జనులకు అవసాన కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో మార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

ఇతరులు ఇదే పేరు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్ మార్కు గమనించిచూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

ఒక కప్పు టీ తో



నూతనోత్సాహము
పొందుము

★

'టీ' మేలయిన పానీయమని ప్రశంసింపబడినది. నర్సూస్ టీ అన్ని పానీయములలో శ్రేష్ఠమయినది.

★

నర్సూవారి ప్యాకింగులలో మేలురకము సరకు కలదు. ప్యాకింగులు, వెలలు అతి సరసమయినవి.

నర్సూస్
మాన్యుఫాక్చరింగ్.కో.
సేలం

దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.
ఉల్లాసమునిచ్చు ఉత్తమ పానీయము.

T.G.N. 2

నమ్మకమయిన నగలవర్తకులు

## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనిచో ఆర్డరు యిస్తే వెంటనే చేసి యివ్వబడును.

50 సం॥లుగా ప్రఖ్యాతి చెందిన

## మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత మలబద్ధకము, స్వప్న స్ఖలనము, వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి ... దేహమునకు ... శ్వానాంకలిగించును. వెల డబ్బీ రు 1

మదనమంజరి ఫార్మసీ, చైనాబజారు మదరాసు

నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రాంకురోడ్డు.

కావలి : ఓరియంటల్ స్టోర్సు.

## పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!

ఎంత తీవ్రంగా ఉండినా సరే!

కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే!

ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈక్రూర వ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5—0—0

డాక్టరు బొమ్మా కేశవులు,

(పక్షవాత స్పెషలిష్టు) సంతపేట - నెల్లూరు



అత్యుత్తమమైన రంగూన్ వజ్రములకు

నవనాగరిక ఆభరణములకు, రజిత గృహోపకరణములకు

నమ్మకమైన స్థలము

"శేట్.బాబులాల్ జవార్ మల్ అండు కో"

మీ విశ్వాసములకు పాత్రులైన నగల వర్తకులు,

"జయలక్ష్మి విలాస్"

చిన్నబజారు, BJN నెల్లూరు.

ఎనామెల్ కలరు వేయబడిన, బంగారు గాజులు, ఉంగరములు వెండి పట్టి-గొలుసు రకములు తయారు చేయించువారు

వివిధ డిజైనుల, వెండి పట్టె గొల్సు రకములకు మొత్త విక్రయదారులు

## పవనామృతం (Regd.)

...న్ను, మూతి వంకరబోవుట, మాటకొంకు... నుండుట, కాలు, చెయ్యి పడిపోవుట, నడుము క్రిందిభాగము చచ్చుపడుట మున్నగువాత వ్యాధులను గ్యారంటీగా నివారణచేయును.-

వారం మందు వెల రు 5—0—0.

డాక్టర్. కె. వెంకయ్యనాయుడు.

... నెల్లూరు.

సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




# అమృతాంజనము




## తామర మందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

మునిపుంగవుని మహామహిమ.

# రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

'గోల్డన్ పిల్సు' అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి, వీర్యము ... దును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటి బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన ... మునిచ్చును. దీని అద్భుతప్రభావమును స్విట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడి చూచిరి. వాడిన ఆకులుగూడ మళ్లీ మామూలురంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నూటికి నూరుపెట్లధికమగును. వెంటనే 'గోల్డన్ పిల్సు' సేవింప మొదలిడుడు. మందు సేవించుటకుముందు మీ ... చూచి తర్వాత వారముతాలి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు రొవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషుల ప్రేమ విజృంభించుటకు యింతకంటె వేరెవ్వి లేవు.

30 దినాలు సీసా 5—0—0

15 దినాలు „ 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు



# డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

బలవృద్ధికి

## —ఆనందసుధ—

సమస్త వ్యాధులకు

8 ఔ॥ రు 2—8—0 లు. 4 ఔ॥ రు1—6—0 లు.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ — (లేక) — రాజమండ్రి

## మీరు కోరిన నగలు

క్రమమైన ధరలకు

నాణ్యమైన పనితనము—

అందమైన రకములు—

ప్రతివస్తువు గ్యారంటీ—

రాఘాగోపాల్ కంపెనీ.,

వెండి, బంగారు నగల వ్యాపారులు,

305 & 306, చిన్నబజారు,

నెల్లూరు.

స్థాపితము 1920

కుష్టు, సుఖ, బొల్లి, మొదలగు దీర్ఘవ్యాధులకు ప్రధమ చికిత్సాలయము



రెడ్డి అండ్ కో

గోపాలపురము, తూర్పుగోదావరిజిల్లా

... గాంధీనగరము బెజవాడ

... మద్రాసు

నమ్మకమైన

నగల దుకాణం


నమ్మకము, త్వరగా యిచ్చుట, క్రొత్తరకాలు.

| | |
|---|---|
| పేటికి ప్రసిద్ధి కెక్కిన అంగడి ఏది? | వెండి— బంగారము— |

గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు - నెల్లూరు.

డాక్టర్ సి. ఎ. కె. చార్య



పల్లు స్పెషలిష్టు

బృందావనం,


నెల్లూరు.

ఆంధ్రదేశమునందు నాడినిపరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు. 1-0-0

టవున్లో ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.




ఒకసారి "వెల్ కమ్ బీడీ" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

కుష్టు బొల్లి : వగైరా

కుష్టు, బొల్లి, మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం

వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు

ఎ. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

